ప్రజాశక్తి

శనివారం 20 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

నామినేషన్ల కోలాహలం

- అద్దంకిలో అట్టహాసంగా గొట్టిపాటి నామినేషన్
- కొండపిలోనూ భారీ ర్యాలీతో స్వామి దాఖలు
- వైపాలెంలో ఎరిక్షన్‌బాబు, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్..
- గిద్దలూరులో అశోక్‌రెడ్డి, నాగార్జునరెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాలో నామినేషన్ల కోలాహలం కొనసాగింది. సీనియర్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నియోజకవర్గాల్లో ర్యాలీలతో కిటకిటలాడింది. కార్యకర్తలు పెద్దఎత్తున నామినేషన్ల కార్యక్రమానికి హాజరయ్యారు. అద్దంకిలో తెలుగుదేశం అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ వేశారు. శింగరకొండ నుంచి ఆయన ర్యాలీగా పట్టణంలోకి వచ్చారు. అడుగడుగునా ఘనస్వాగతాలు పలికారు. నియోజకవర్గం నుంచి భారీగా అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. అద్దంకి పట్టణంలోని నామ్ ప్రధాన రహదారిలో రాకపోకలు నిలిపేశారు. పట్టణంలోని ప్రధాన రహదారి కార్యకర్తలతో నిండిపోయింది. 35 వేల మందికి పైగానే హాజరయినట్లు చెబుతున్నారు. కొండపిలో తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ బాలవీరాంజనేయస్వామి ▶ 2లో

అద్దంకిలో గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ

నామినేషన్ వేస్తున్న గొట్టిపాటి రవికుమార్

నామినేషన్ వేస్తున్న టిడిపి కొండపి అభ్యర్థి స్వామి

నామినేషన్ వేస్తున్న వైసిపి అభ్యర్థి కుందురు

నామినేషన్ వేస్తున్న టిడిపి అభ్యర్థి ఎరిక్షన్‌బాబు

నామినేషన్ వేస్తున్న బాపట్ల ఎంపీ అభ్యర్థి సురేష్

గుంటూరు ఛానల్ పొడిగింపు ఎప్పుడో..?

- ఛానల్ పొడిగింపుతో 49 గ్రామాల రైతులకు మేలు
- పర్చూరు వరకు పొడిగించేందుకు జరగని భూసేకరణ
- మూడు ప్రభుత్వాల హయాంలోనూ పరిష్కారం కాని వైనం..
- సుధీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న రైతులు..

బాపట్ల జిల్లా అప్పటి కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు, ప్రజాసంఘాల నేతలు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో నాగార్జునసాగర్ ఆయుకట్టు, కొమ్మమూరు కాలువ ఆయుకట్టు పరిధిలో చేరని రైతులు సుదీర్ఘకాలంగా తమ ప్రాంతాల భూములకు సాగునీరు, తమ గ్రామాలకు తాగునీటి కోసం గుంటూరు ఛానల్ పొడిగింపు కోరుతూ పోరాటం చేస్తూ వస్తున్నారు. ముఖ్యంగా పర్చూరు, పెదనందిపాడు, చిలకలూరిపేట, పత్తిపాడు ప్రాంత రైతాంగం తమ భూములకు సాగునీటి కోసం దశాబ్దాలుగా నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు కొల్లా రాజమోహన్‌రావు నేతృత్వంలో కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాలపై పోరాడుతూ వచ్చారు.

ప్రతి ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రచారానికి వచ్చిన పార్టీల అధినేతలు, వైఎస్ రాజశేఖర రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్మోహనరెడ్డి రైతులకు గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగిస్తామని హామీలు ఇస్తూ వచ్చారు. ఈ హామీలు నేటికీ నెరవేరలేదు.

తాడేపల్లి మండలంలోని పోలకంపాడు సమీపంలో నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి గుంటూరు జిల్లాలోని యనమద్రు వరకు గుంటూరు ఛానల్‌ను నిర్మించారు. ఈ ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని రైతులు పోరాటం చేస్తూ వచ్చారు. 1952 నుంచి 1961 వరకు రైతులు ఆందోళన చేపట్టడంతో గుంటూరు ఛానల్‌ను పొడిగించేందుకు 1961లో శాసనసభలో తీర్మానం చేశారు. ఆ తరువాత పనులు సాగకపోవటంతో రైతులు సుధీర్ఘపోరాటం చేశారు. దీనిపై గత తెలుగుదేశం ప్రభుత్వం స్పందించి 2019లో రూ.274.53 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. అనంతరం ప్రభుత్వం మారటంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది.

కృష్ణానదికి 40 మైళ్ల దూరంలో అతి దగ్గరగా ఉన్న ఈ ప్రాంతం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. కృష్ణా జలాలు అందుబాటులోకి రాక, భూగర్భజలాలు అడుగంటి, సాగు, తాగునీటి సమస్య పరిష్కారం కోసం గుంటూరు ఛానల్ పొడిగింపు కోరుతూ వచ్చారు. ఛానల్ పొడిగింపుతో పాటు కృష్ణా కాలువ వద్ద రెండు ఎత్తిపోతల పథకాలు, పెదనందిపాడు, వేలూరు వద్ద మరో రెండు ఎత్తిపోతల పథకాలు నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు. కాగా తాడేపల్లి మండలం, పోలకంపాడు వద్ద కృష్ణా కాలువ నుంచి గుంటూరు జిల్లాలోని యామద్రు వరకు గుంటూరు ఛానల్‌ను నిర్మించారు. యామద్రు నుంచి పర్చూరు మండలం గారపాడు వరకు ఛానల్‌ను పొడిగించాలని ▶ 2లో

మహిళలతో మాట్లాడుతున్న బూదాల అజితారావు

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ యర్రగొండపాలెం అభ్యర్థి బూదాల అజితారావు

2లో

• రూ.66 లక్షలు స్వాధీనం

ఒంగోలులో గురువారం సిఎంఎస్ వాహనం నుంచి చోరీ చేసిన రూ.66 లక్షలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సన్నమూరు మహేష్‌బాబును అతడికి సహకరించిన సిఎంఎస్ మేనేజర్ గుజ్జుల వెంకట కొండారెడ్డి, రాచర్ల రాజశేఖర్‌ను అరెస్టు చేశారు. వివరాలను ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిందితులను వెంటనే పట్టుకున్న పోలీసులను అభినందించారు.

- ప్రజాశక్తి, ఒంగోలు క్రైం

గుంటూరు ఛానల్ పొడిగింపు ఎప్పుడో.?

(మొదటిపేజీ తరువాయి)

రైతులు కోరుతూ వచ్చారు. రైతుల డిమాండ్ మేరకు కదిలిన ప్రభుత్వం భూసేకరణ కోసం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు 686 ఎకరాల భూసేకరణ జరపాలని, ఇందు కోసం రూ 113 కోట్ల వరకు నిధులు అవసరం అని అధికారులు అంచనా వేశారు.

రైతుల పోరాటం ఫలితంగా రెండేళ్ల క్రితం రూ.330 కోట్ల అంచనాలతో పనులు ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రూ.274 కోట్ల నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచారు. 24 నెలల్లో పనులు పూర్తి చేయాలని నిర్దేశించారు. కానీ పనుల ప్రారంభమే లేదు. ఈ గుంటూరు ఛానల్ ఏర్పాటు వల్ల 49 గ్రామాల పరిధిలో 48 వేల ఎకరాలకు సాగు నీరు, ఆ గ్రామాలకు తాగునీరు లభిస్తుంది. ప్రధానంగా పర్చూరు మండలంలో 22 గ్రామాలకు సాగు, తాగునీరు లభిస్తాయి. అలాగే చిలకలూరిపేట సమీపంలోని వేలూరు వద్ద ఉన్న చెరువును పూర్తి స్థాయిలో నింపి అక్కడ నుంచి పర్చూరు వరకు కాలువ ద్వారా ఎత్తిపోతల పద్ధతిలో నీరు పంపాలని ప్రతిపాదనలు చేశారు. గుంటూరు ఛానల్‌ను పొడిగించడం వల్ల సాగర్ ఆయకట్టు మరియు కొమ్మమూరు కాలువ పరిధిలో చేరని వేలాది మెట్ట భూములకు సాగు నీరు అందుతుంది. ఆయా గ్రామాల ప్రజలకు తాగునీరు అందుతాయి. ప్రధానంగా గుంటూరు ఛానల్ పొడిగింపు కోరుతున్న గ్రామాల్లో తాగడానికి మంచినీరు లేని పరిస్థితి ఉంది. భూగర్భ జలాలు అడుగంటాయి. ఈ నేపథ్యంలో గుంటూరు ఛానల్ పొడిగింపు కోరుతూ నల్లమడ రైతుసంఘం, ప్రజాసంఘాల నేతలు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటాలు చేపట్టారు. జిల్లా కలెక్టర్లను కలిసి రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వైసిపి ప్రభుత్వం స్పందించి పనులు చేపట్టడానికి అంగీకరించింది. దీనికి సంబంధించి కాలువ నిర్మాణం కోసం భూసర్వే చేసి నివేదిక ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లకు లేఖలు పంపారు. దీనిపై అధికారులు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగింపునకు 686 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని నిర్ధారించి ఇందుకు రూ.113 కోట్లు అవసరం అవుతాయని ప్రాథమికంగా గుర్తించారు. గుంటూరు జిల్లాలోని వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు, పెదనందిపాడు, బాపట్ల జిల్లా లోని పర్చూరు మండలం వరకు సర్వే పూర్తి చేసి నివేదికను అందజేశారు. భూసేకరణ కోసం కావలసిన నిధులు విడుదల అయితే రైతులకు నష్ట పరిహారం చెల్లించి గుంటూరు ఛానల్ పొడిగింపునకు కావలసిన భూములను స్వాధీనం చేసుకుని కాంట్రాక్టర్ పనులు ప్రారంభించే వీలుంటుంది. కానీ నిధులు విడుదల కాకపోవడంతో కాలువ పొడిగింపు అనేది ప్రశ్నార్థకంగా మారింది.

నామినేషన్ల కోలాహలం

(మొదటిపేజీ తరువాయి)

భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ వేశారు. యువనేత దామచర్ల సత్య నేతృత్వంలో నియోజకవర్గం నుంచి పార్టీశ్రేణులు భారీగా కదిలారు. వల్లూరమ్మ దేవస్థానం నుంచే టంగుటూరు మీదుగా భారీగా వాహనాలతో అభిమానులు కొండపి వరకు సాగారు. కొండపిలో నామినేషన్ వేశారు. ఎంపీ తనయుడు రాఘవరెడ్డి, దామచర్ల పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. కొండపిలో డోలా రాజేశ్వరీ నామినేషన్ దాఖలు చేశారు. వైపాలెంలో తెలుగుదేశం అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు భారీ ప్రదర్శనతో నామినేషన్ వేశారు. కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు, తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి హాజరయ్యారు. బాపట్ల పార్లమెంటు వైసిపి అభ్యర్థి నందిగం సురేష్ అక్కడ నామినేషన్ వేశారు. గిద్దలూరులో తెలుగుదేశం అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి మామూలుగా వెళ్లి.. నామినేషన్ ఒక సెట్ దాఖలు చేశారు. వైసిపి అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి గిద్దలూరులో నామినేషన్ వేశారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సంతనూతలపాడులో తెలుగుదేశం అభ్యర్థి బిఎన్ విజయకుమార్ కూడా ముందస్తుగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దర్శిలో తెలుగుదేశం అభ్యర్థిని బలపరిచిన నారపుశెట్టి పాపారావు ఒక సెట్ నామినేషన్ వేశారు. ఒంగోలు అసెంబ్లీకి ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఒంగోలు పార్లమెంటుకు శుక్రవారం నాడు ఎవరూ నామినేషన్లు వేయలేదని అధికారులు వెల్లడించారు.

క్యాష్ కొట్టు.. కండువా కప్పు

- పార్టీల్లో చేరికల్లో కొత్తకోణం
- పైసల కోసం అటూ ఇటూ జంపింగులు
- పండుగలా సాగుతున్న వైనం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండలంలో ఎన్నికల హడావిడిలో కొత్త కోణం కనిపిస్తోంది. క్యాష్ కొడితే చాలు ఏ పార్టీ కండువా కప్పుకోవడానికి అయినా తాము రెడీ అంటూ కొన్ని టీములు తయారవుతున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాలలో 10 లేదా 30 మంది పోగవడం, మీ పార్టీకే మద్దతు ఇస్తామంటూ నాయకుల దగ్గర గట్టిగానే డిమాండ్ చేయడం పరిపాటిగా మారింది. నాయకులు కూడా చేసేదేమీ లేక ఈ బృందాలకు కాస్తో కూస్తో సమర్పించుకుంటున్నట్లు వినికిడి. కొన్ని రోజులు ఆ కండువా, కొన్ని రోజులు ఈ కండువా కప్పుకునేవాళ్ల పనే

పార్టీ జెండాలు

బాగుందంటూ పుల్లలచెరువు మండలంలో కొందరు కామెడీగా చర్చించుకుంటున్నారు. మండలంలో వైసిపి నాయకులు, టిడిపి నాయకులు, వారి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ 40 రోజులు మద్యం, బిరియాని, డబ్బు సంపాదనే ధ్యేయంగా మలుచుకొని క్యాష్ కొట్టు.. కండువా పట్టు అన్నట్లు పుల్లలచెరువులో అటు ఇటు తిరుగుతున్నారనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఇది రాజకీయ పండుగని, ఈ పండుగను కొందరు వినియోగించుకుంటున్నారని రాజకీయ విశ్లేషకులు, మేధావులు టీ కొట్ల వద్ద చర్చించుకుంటున్నారు. ఈ చేరికల వల్ల ఎవరికి బలం పెరుగుతుందో, ఎవరికి బలం తగ్గుతుందో మరికొద్ది రోజుల్లో తేలనుంది.

కాలువ నిర్మించారు.. పరిశుభ్రత మరిచారు

ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ వద్ద దుస్థితి ● ముక్కు మూసుకొని వెళుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-చీరాల

స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షణ అనే నినాదాలు కేవలం ప్రచారాలకు మాత్రమే పరిమితం అయ్యాయి. పాలకుల పర్యవేక్షణ, సిబ్బంది పనితీరు కరువడటంతో చీరాల పురపాలక సంఘ పరిధిలోని మురుగు నీరు పారుదల కాలువ పరిస్థితి అధ్వానంగా తయారయింది. ప్రధానంగా అంబేద్కర్ సెంటర్ నుంచి డ్రైనేజీ గెస్ట్ హౌస్ రోడ్డులో ఉన్న మురుగునీటి పారుదల సరిగా లేకపోవడంతో అక్కడ ఉన్న సులభ్ కాంప్లెక్స్ నుంచి వచ్చే వ్యర్థాలను కాలువలోకి వదలడం వలన దుర్వాసనతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ఆ ప్రాంతంలో ప్రయాణించేవారు ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా ఎన్ఆర్‌పి అండ్ పిఎం హైస్కూల్ ఆవరణలో ఉన్న ప్రధానమైన సైడ్ కాలువలో పందికొక్కులు, ఎలుకలు చచ్చి దారుణమైన దుర్గంధం వస్తోంది. గత వారం రోజులుగా పాఠశాలలకు పిల్లలు ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి ఉంది. సైడ్ కాలువ కట్టిన నాటి నుంచి ఇంతవరకు దాని శుభ్రం చేయలేదు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వినియోగించుకునే బాత్రూంల ద్వారా మూత్రశాల నుంచి వచ్చే మురుగునీరు ఈ ప్రధాన కాలువ మీదుగా ఆర్డీవో కార్యాలయం ముందు నుంచి పిల్లల పార్కు వద్దకు చేరుతోంది. దీంతో దారుణమైన దుర్గంధంతో విద్యార్థులు ముక్కు మూసుకొని వెళ్లిపోవాల్సిన పరిస్థితి వస్తోందని పలువురు విద్యార్థులు చెబుతున్నారు. అలాగే ప్రతిరోజూ ఉదయం

బాయ్స్ హైస్కూల్ వద్ద దుర్గంధం వెదజల్లుతున్న కాలువ

సాయంత్రం వేళల్లో పలువురు వృద్ధులు, యువకులు ఆవరణలో వివిధ క్రీడలకు, వాకర్స్ వందల సంఖ్యలో వస్తుంటారు. అంతేగాక అదే ప్రాంతంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఉండటంతో ప్రజలు ఎక్కువగా అక్కడికి వస్తుంటారు. అలాంటి ప్రాంతంలో పరిశుభ్రత లోపించడం చూస్తే మున్సిపాలిటీ పారిశుధ్య శాఖ అధికారి ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతుంది.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు మురుగు కాలువను శుభ్రపరిచి విద్యార్థులు, ప్రజలు, అనారోగ్యం బారిన పడకుండా పారిశుధ్యం మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

2వ రోజు 15 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతోంది. జిల్లాలోని ఒంగోలు పార్లమెంట్, 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి శుక్రవారం 15 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద బారికేడ్లతో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి శుక్రవారం ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు. యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు 2 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. దర్శి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఒక సెట్ నామినేషన్ వేశారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి టిడిపి అభ్యర్థి బొమ్మాజి నిరంజన్ విజయ్ కుమార్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్వతంత్ర అభ్యర్థి షేక్ హుసేన్‌బీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి బుట్టి రమేష్‌బాబు, స్వతంత్ర అభ్యర్థి మన్నం సుధీర్‌కుమార్ నామినేషన్లు వేశారు. కొండపి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మాజీ మంత్రి, వైసిపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్, టిడిపి అభ్యర్థులు డోలా రాజేశ్వరి, తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి వారి నామినేషన్లను దాఖలు చేశారు, మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్వతంత్ర అభ్యర్థి పొట్టి వెంకట సుబ్బారావు నామినేషన్ వేశారు. గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే వైసిపి అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియ అభ్యర్థి జవ్వాజి పవన్ కుమార్, వైసిపి అభ్యర్థి కుందురు కల్పన, స్వతంత్ర అభ్యర్థి ముదావత్ లక్ష్మి రామానాయక్, వారి నామినేషన్లు దాఖలు చేశారు. కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు.

CHANGE OF NAME

I, SANJEEV KUUMAR, S/o. PARASNATH GUPTA, R/o. Ganjm enclave Ramnagar 1st line ongole, prakasam (dt) - 523001, Andhra Pradesh. Have Changed my name to **SANJEEV KUMAR.** Hereafter my name is known as **SANJEEV KUMAR.**

CHANGE OF NAME

I, RAJKUMAR **SIRASATTI NARASIMHARAO,** S/o.NARASIMHARAO **SIRASATTI,** R/o. D.no: 53-1-42B, 5th Line,cloughpeta, ongole, prakasam district - 523001, Andhra Pradesh. I agree to change my name in my son's passport NARASIMHA RO RAJKUMAR SIRASATTI to RAJKUMAR **SIRASATTI NARASIMHARAO.**

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No:179/2015

బిట్వీన్.

పోతుకూచి అమృతవల్లి .... వాది

V/s

పోచంచర్ల సుబ్బరాయుడు మరియు ఆరుగురు ....ప్రతివాదులు

To

బొమ్మల నాగేశ్వరరావు, తండ్రి లేటు వెంకటేశ్వర్లు తమ్మవరం గ్రామం, పోస్టు కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా (7వ ప్రతివాది)

పై నెంబర్ దావాలో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినను జారీ కానందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా దావాసమను జారీ చేయమని ఆర్డర్ వేసినారు. కావున మీరు వాయిదారోజు తేది:30-04-2024న ఉదయం 10.30కి పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున కేసుతీర్మానించబడునని ఇందుమూలకముగా తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి
తేది : 18-04-2024

ఇట్లు
పి.రమేష్
అడ్వకేట్,అద్దంకి,
బాపట్ల జిల్లా
సెల్ : 9948788290

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా బాపట్ల జిల్లా బాపట్ల మండలం బాపట్ల గ్రామ వాస్తవ్యులు గంటా సుధారాణి W/o శ్రీనివాసరావు కి చెందిన పర్చూరు కొత్త బజారు లో ఉన్న Door No : 10-71 , Assesment No:1272లో గల ఇంటిని నేను అనగా కొనగండ్ల శివశంకరరావు S/o స్వామి, మాదాల వెంకటరమ్మనిరోషా W/o కొనగండ్ల శివపవన్ కుమార్ అను నేను కొనుగోలు చేయుచున్నాను దీనిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్నా యెడల ఈనెల 23-04-2024 తేదీ లోపల క్రింది మా చిరునామాకు తెలియపరచగలరు.

హద్దులు :

తూర్పు :- ఆర్ & బి రోడ్డు హద్దు
దక్షిణం :- బిగిరి వెంకటస్వామి, తవ్వ భావన్నారాయణ గార్ల ఆస్తి హద్దు
పడమర :- నూతి వెంకటేశ్వర్లు, గోంద్రాల సుబ్బారావు గార్ల ఆస్తి హద్దు
ఉత్తరం :- పల్లపోలు పుల్లయ్య, బొలగాని సుబ్బారావు గార్ల ఆస్తి హద్దు

ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ 200లు లేక చ.మీ 160ల్లు స్థలమున్నూ, ఈస్థలములో నిర్మించ బడియున్న చ.అ.200లు విస్తీర్ణము గల ఆర్‌సిసిపావు, అ600లు విస్తీర్ణము గల యంటిసి. దాబా ఇంటితోను, అ100లు విస్తీర్ణము గల ఎ.సి.సి కప్పు గల లెట్రిన్, బాత్రూము ఉన్నాయి.

ఇట్లు
కొనగండ్ల శివశంకరరావు
S/o స్వామి,
అద్దంకమ్మ వారి వీధి
డోర్ నంబర్ 10-11, పర్చూరు
సెల్: 9989884007

సిపిఎం వీరాభిమాని 'వీరంరాజు' మృతి

ప్రజాశక్తి సబ్‌ఎడిటర్ పద్మకు పితృవియోగం

ప్రజాశక్తి-పంగులూరు

సిపిఎం వీరాభిమాని జొన్నలగడ్డ వీరంరాజు(70) శుక్రవారం ఉదయం గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో మృతిచెందారు. రోడ్డుప్రమాదంలో గాయపడిన వీరంరాజును ఐదు రోజుల క్రితం గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా.. ఆయన గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈయన రెండో కుమార్తె సరికొండ పద్మ ప్రజాశక్తి దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో 'స్నేహ' సబ్‌ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. పద్మ భర్త సరికొండ అనిల్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు

జొన్నలగడ్డ వీరం రాజు (ఫైల్)

నిర్వర్తిస్తున్నారు. వీరంరాజు చిన్నప్పటి నుంచి వామపక్ష భావాల పట్ల ఎంతో అభిమానంగా ఉండేవారు. అందులోనూ సిపిఎం అంటే విపరీతమైన అభిమానం. ఈ అభిమానంతోనే తన చేతిపై సిపిఎం సింబల్ సుత్తి కొడవలి నక్షత్రమును పచ్చబొట్టుగా వేయించుకున్నాడు. వీరంరాజు గుళ్ళపల్లి గ్రోత్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. రోజూ స్వగ్రామం బైటమంజులూరు నుంచి గుళ్లాపల్లి వెళ్లి వస్తున్నాడు. ఐదు రోజుల క్రితం గుళ్లాపల్లి గ్రోత్ సెంటర్లో పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఇంటికి వచ్చేటప్పుడు వేరే వ్యక్తికి చెందిన బైకుపై ఎక్కాడు. బైటమంజులూరు సమీపంలోకి వచ్చే సమయంలో జాతీయ రహదారిపై ప్రమాదం జరిగి వీరంరాజు గాయపడ్డాడు. గాయపడిన వీరంరాజును చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. వీరంరాజు గుండెపోటుతో మరణించినట్లు డాక్టర్లు చెప్పారు. వీరంరాజుకు భార్య వెంకటరమణ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరంరాజు మతదేహాన్ని పలువురు సందర్శించి.. నివాళులర్పించారు. వీరంరాజు అంత్యక్రియలు బైటమంజులూరు శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

టిడిపిలో చేరిన వారితో విజయకుమార్

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -మద్దిపాడు

వెల్లంపల్లి గ్రామ సర్పంచి చిట్టిబొయిన అనిల్ , బుచ్చు యేసు రత్నం, అన్నంగి గ్రామానికి చెందిన బోడపాటి కోటేశ్వరరావు, అన్నాబత్తిన వెంకటేశ్వర్లు, నలమోతు ఆంజనేయలు, కోలా జీవ రత్నం, తుపాకుల వెంకటరావు టిడిపిలో చేరారు. టిడిపి మండల అధ్యక్షుడు జయంత్‌బాబు ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి ఎంపిటిసి అద్దేపల్లి దుర్గా భవాని, మాజీ సర్పంచి దాట్ల వేణు రాజు, ఆడక స్వాములు, జనసేన అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, అన్నంగి గ్రామ అధ్యక్షులు నారిపెద్ది అనిల్, అన్నాబత్తిన శ్రీను, రాయపాటి రమేష్, రాయపాటి వెంకటస్వామి, చెవుటూరి శ్రీను, బోడపాటి వీరాంజనేయలు , క్లస్టర్ ఇన్‌ఛార్జి దేవబత్తిన ప్రసాదరావు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-దర్శి

దొనకొండ మండలం పోలేపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన పలువురు వైసిపిలో చేరారు. వైసిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరారు. శివప్రసాద్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మురికిపూడి యేసోబు, మురికి పూడి చిన్నవెంకటయ్య, మురికిపూడి పెద్దవెంకటయ్య, మురికిపూడి మణిభూషణ్, బెజవాడ గాబ్రియేలు, మురికిపూడి రాజు, మురికిపూడి మరియదాసు తదితరులు ఉన్నారు. అదేవిధంగా కురిచేడు మండలం పడమరనాయుడు పాలెంకు చెందిన పల్లె బక్కయ్య, పల్లెచిన్న సాగర్ వైసిపిలో చేరారు. వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ నాయకులు పాల్గొన్నారు.

దద్దాల సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీకి చెందిన 15 కుటుంబాల వారు వైసిపిలో చేశారు. సర్పంచి సైకం స్వర్ణ ఏడుకొండలు ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. వైసిపి కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కుమ్మరి కుంట స్టాలిన్, మార్కు, ఏసన్న,ప్రవీణ్,జాన్, జీవరత్నం కుమార్, ఆనందరావు, కుమ్మరి కుంట లాజర్, మహేష్,శ్రీను,అశోక్ ప్రసన్నరాజు, ప్రకాశం,ఎస్కేలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జడ్‌పిటిసి తిరుపతిరెడ్డి, కనిగిరి జడ్‌పిటిసి కస్తూరి రెడ్డి , వైసిపి మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, ఎంపిటిసి పాప బత్తిని నాగేశ్వరరావు, కనిగిరి నియోజకవర్గ ఎస్‌సి సెల్

వైసిపిలో చేరిన వారితో డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

అధ్యక్షుడు కటికల వెంకటరత్నం, ఆస్ట్రేలియా కోఆర్డినేటర్ చింతలచెరువు సూర్యనారాయణ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు చెన్న కష్ణయ్య వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్, సింగిల్ విండో మాజీ చైర్మన్ పొల్ల సుబ్రహ్మణ్యం, నాయకులు నాగూర్ యాదవ్ ఎలుక రమణయ్య తెలుగు రమణయ్య, శివరాంరెడ్డి, గంజి వెంకటరెడ్డిపాల్గొన్నారు.

టిడిపితోనే పేదల సంక్షేమం : కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

టిడిపితోనే పేదల సంక్షేమ సాధ్యమని టిడిపి చీరాల నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం.కొండయ్య తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రామకష్ణాపురంలోని ఎబిసి ఫ్యాషన్స్ సంస్థ కార్మికులతో ఆయన ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని తెలిపారు. మద్యం ద్వారా సిఎం జగన్ లక్ష కోట్లు లూటీ చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ ఎఫ్ రమేష్,

మాట్లాడుతున్న ఎంఎం. కొండయ్య

నరాల తిరుపతి రాయుడు, జనసేన నాయకుడ ఎసాయితేజ, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం నిరసన

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ బీసీకాలనీ వాసులు (పాముల కాలనీ) ఖాళీ బిందెలతో శుక్రవారం నిరసన తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తామన్న పంచాయతీ అధికారులు చెప్పి, నీరు సరఫరా చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసుడు పొదిలి నరసింహులు మాట్లాడుతూ ఇంటింటికీ కుళాయి పేరుతో పైపులైను ఏర్పాటులో భాగంగా గతంలో ఉన్న కొళాయిలను తొలగించినట్లు తెలిపారు. ఇంటింటికీ కుళాయి పథకం పనులను అర్థాంతరంగా నిలిపివేసినట్లు చెప్పారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తామని చెప్పి సక్రమంగా

నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు

నీరు సరఫరా చేయకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కనిగిరి

బైకు అదుపుతప్పి బోల్తా కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని మాచవరం వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... కనిగిరి మండలం నేలటూరి గొల్లపల్లి పంచాయతీ పరిధిలోని సుల్తాన్ పురం గ్రామానికి చెందిన లక్కిరెడ్డి అంజయ్య (65) బైకుపై కనిగిరి వస్తున్నాడు. మాచవరం వద్దకు వచ్చే సరికి బైకు అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో అంజయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటు వైపుగా వస్తున్న పామూరు సిఐ సిఐ రామా నాయక్ ఘటనా స్థలం ఆగి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కనిగిరిలోని కమ్యూనిటీ వైద్యశాలకు తరలించాడు. అక్కడ చికిత్స పొందుతూ అంజయ్య మృతి చెందాడు.

టిడిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండలం గంగవరం గ్రామానికి చెందిన కందుల చిన్న భూషయ్య (30) పాల్గొన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో అపస్మారక స్థితికి చేరారు. ఆయన్ని యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్న భూషయ్య మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు వెళ్లి భూషయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. భూషయ్య కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, మాజీ కన్వీనర్ మేడికొండ లక్ష్మి నారాయణ, నాయకులు సుబ్బారెడ్డి ఉన్నారు.

యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-నకరికల్లు

వరిగడ్డి కట్టలు కట్టే ట్రాక్టర్ కిందపడి యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ పైడి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం...ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం అయ్యప్ప రాజుపాలెం గ్రామానికి చెందిన కసుకుర్తి. బాల మహేంద్ర (23) గత 20 రోజులుగా నరసింగపాడు గ్రామంలో వరిగడ్డి కట్టలు కట్టే ట్రాక్టర్‌ను నడుపుతున్నాడు. గేర్లు సరి చేస్తుండగా టాక్టర్ ఒక్కసారిగా బాల మహేంద్ర తలపై నుండి వెళ్ళడంతో ఆయన క్కడికక్కడే మతి చెందాడు. మతుడి తల్లి ఇందిరా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు గ్రూపులపై కేసు నమోదు

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని మిట్టపాలెం ఎస్‌సికాలనీలో ఇరు గ్రూపులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణబాజీబాబు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... మిట్టపాలెంకు చెందిన గడ్డం కిశోర్, గడ్డం మధు గ్రూపుల మధ్య పాత కక్షలు, ట్రాన్స్‌ఫార్మర్ విషయంలో గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇరు గ్రూపుల వారు దాడులకు పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇరు గ్రూపుల వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

చికెన్ కోసం బీరు బాటిళ్లతో దాడి చేసుకున్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన గిద్దలూరు మండలం ముండ్లపాడు పంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవార చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. కొందరు మద్యం ప్రియులు ఊరి బయట పొలాల్లో పార్టీ చేకున్నారు. ఈ క్రమంలో ఒకరికి చికెన్ ముక్కలు తక్కువ పడ్డాయి. తనకు చికెన్ తక్కువ వేశారంటూ ఆ వ్యక్తి గొడవకు దిగాడు. చివరకూ గొడవ తారాసాయి చేరడంతో బీరు బాటిళ్లతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో నలుగురికి గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సార్వత్రిక సమరం

జనసేనలో చేరిన నాయకులతో రాజేష్

జనసేనలో చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెదలంక గ్రామానికి చెందిన వైసీపీ కుటుంబాలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై శుక్రవాఆరం చేరినట్లు తెలిపారు. జనసేన ఇన్‌ఛార్జి ఉసా రాజేష్ ఆధ్వర్యంలో వీరందరికీ జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి, జనసేన బలపరిచిన అభ్యర్థి నక్కా ఆనందబాబు గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఆనందబాబును కలిసి పరిస్థితులను సమీక్షించారు. ఇప్పటి వరకు వైసీపీలో పనిచేసి ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా దూరమయ్యామని, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై జనసేనలో పని చేయాలని నిశ్చయించుకొని చేరినట్లు తెలిపారు.

భట్టిప్రోలు ప్రచారంలో టిడిపి శ్రేణులు

టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు గెలుపు కోరుతూ గ్రామంలో విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి బాబు సూపర్ 6 పథకాలతో పాటు బాబు షఉటి, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ప్రజలు అవగాహన కలిగి టిడిపిని అధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి, జనసేన ఉమ్మడిగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

వైసిపిలో చేరిన కుటుంబాలతో ఎంపి మోపిదేవి

మోపిదేవి సమక్షంలో వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి సీఎం కావాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పేర్కొన్నారు. మండలంలోని పేటేరు గ్రామం నుండి వైసిపి గ్రామ ఇన్చార్జ్ కనపర్తి రవికిరణ్, వైస్ ఎంపీపీ రావు లక్ష్మి ప్రభాకరరావు ఆధ్వర్యంలో 70కుటుంబాలు శుక్రవారం వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా మోపిదేవి వెంకటరమణారావు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎన్నికల హామీలు అమలు చేసిన జగనన్న పాలన చూసి వైసీపీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత సంక్షేమ పథకాలన్నీ మున్ముందు కొనసాగాలంటే మళ్లీ జగనే సిఎం కావాలని కోరారు.

అట్టహాసంగా గొట్టిపాటి నామినేషన్

◆ భారీగా తరలిన కార్యకర్తలు, అభిమానులు ◆ పసుపుదళంతో కిక్కిరిసిన అద్దంకి పట్టణం

ప్రజాశక్తి - అద్దంకి

టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ భార్య కుమారుడు, కుటుంబ సభ్యులతో కలసి తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి సునీల్ కుమార్‌కు అందజేశారు. తొలుత చిలకలూరిపేట, స్వగ్రామం యద్దనపూడి, సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానాల్లో దర్శించుకున్నారు. ఐదు మండలాల నుండి మహిళలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో పట్టణానికి చేరుకున్నారు. దీనితో పట్టణమంతా పసుపు దళంతో కిక్కిరిసింది. స్థానిక భవాని సెంటర్ నుండి ర్యాలీగా తహశీల్దారు కార్యాలయంకు చేరుకున్నారు. పట్టణంలో దాదాపు రెండు గంటల పైచిలుకు జనంతో రోడ్డులు కిక్కిరిసిపోయాయి. రోడ్డుకు ఇరువైపులా ప్రజలు, కార్యకర్తలు గొట్టిపాటి రవికుమార్‌కు అభివాదం తెలిపారు. నామినేషన్ల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, మజ్జిగతో పాటుగా నాగులపాడు, రేణంగివరం రోడ్డులో భోజనం ఏర్పాటు చేశారు. సిఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు.

నామినేషన్ వేసేందుకు వెళుతున్న గొట్టిపాటి రవి

మాగుంట సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -పొదిలి

టిడిపి ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం ఎంఎల్‌ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో తలమల్ల గ్రామంలో వైసీపీ నుండి 100కుటుంబాలు టిడిపిలో చేరారు. మండలంలోని టి.సల్లూరు, ఏలూరు, తలమల్ల, గోగినేని వారిపాలెం, ఉప్పలపాడు గ్రామాల్లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపిలో చేరిన వారు మాట్లాడుతూ గతంలో వైసిపికి ఓటు వేసి తప్పు చేశామని అన్నారు. బీసీలకు కనీసం సబ్సిడీలను కూడా ఇవ్వడం లేదని అన్నారు. సొసైటీ డైరెక్టర్ ముప్పరాజు శ్రీను, సవిడిబోయిన వెంకటేష్, సవిడిబోయిన ఏడుకొండలు, సవిడిబోయిన శ్రీను, శ్రీనివాస్, కోటయ్య, కొండలు, వెంకటేశ్వర్లు, పాపనుబోయిన ఏడుకొండలు, షేక్ జిలాని (కనిగిరి), షేక్ మంత్రి చేరారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కాటూరి వెంకటనారాయణ బాబు, మీగడ ఓబులురెడ్డి ముల్లా ఖుర్దూస్, ఉప్పలపాడు మాజీ సర్పంచ్ ఉలవ గోపి పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపి మాగుంట

పేదలకు అండగా ఉంటా : బాలాజీ

ప్రజాశక్తి -పర్చూరు

పేదలకు అండగా ఉంటానని వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు మండలంలోని పెద్దివారిపాలెం, ఉప్పుటూరు, నాగులపాలెం గ్రామాల్లో గడప గడపకు తిరుగుతూ వైసిపి ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని వివరించారు. పథకాలన్నీ ఇంటింటికి తీసుకువచ్చిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. ప్రజలకు ఇంత మేలు చేసిన ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. తొలుత తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి రవీంధర్‌కు అందజేశారు. అనంతరం గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో కటారి అప్పారావు, కోట హరిబాబు, దాసరి వెంకట్రావు, సర్పంచ్ అప్పయ్య చౌదరి, తిరుమలేశ్వరరావు, నల్లగొర్ల వెంకట్రావు, సొసైటీ చైర్మన్ కుక్కపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న యడం బాలాజీ

టిడిపిలో చేరిన యడవూరు వాలంటీర్లు

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని ఎడవూరు గ్రామానికి చెందిన పదిమంది వాలంటీర్లు టిడిపి అభ్యర్థి, మాజీ మత్రి నక్కా ఆనందబాబు సమక్షంలో టిడిపిలో శుక్రవారం చేరారు. వైసీపీ పాలనలో పని ఎక్కువ, వేతనం తక్కువగా పనిచేశామని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల వైసీపీలో ఉండలేక వాలంటీర్లు పదవులకు రాజీనామా చేసి టిడిపిలో పనిచేయాలని నిశ్చయించుకున్నట్లు పేర్కొన్నారు. కరేటి లక్ష్మీ సౌమ్య, కేసాని వెంకట రమణ, కొక్కిలిగడ్డ ధనరాజ్, మొవ్వ అనగా లక్ష్మి, కర్రీ హరిప్రియ, కూచిపూడి శిరీష, కాగడాల శివాజీ, తోడేటి సుకన్య, సిహెచ్ కృష్ణమోహన్, వినుకొండ విక్టోరియా టిడిపిలో చేరారు.

వేమూరు : అమర్తలూరు మండలం వామన గుంట పాలెం గ్రామంలో టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తనయుడు నక్క అఖిలేష్ ఎన్నికల ప్రచారం శుక్రవారం చేశారు. టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన ఆరు సూపర్ పథకాల కరపత్రాలను అందజేశారు.

టిడిపిలో చేరిన వాలంటీర్లతో ఆనందబాబు

వైఎస్ షర్మిల నుండి బీఫారం అందుకున్న సుబ్బారావు

బి.ఫారం అందజేత

ప్రజాశక్తి - వేమూరు

కాంగ్రెస్ అభ్యర్థిగా భూరగ సుబ్బారావు పీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నుండి బీ ఫారం అందుకున్నారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయటమే కాక రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పాలన, రాష్ట్ర అభివృద్ధి, రాజధాని నిర్మాణం, ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వంటి అనేక అభివృద్ధి అంశాలతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ రూపొందించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తామని అన్నారు. బిజెపి వ్యతిరేక పార్టీలన్నిటిని కలుపుకొని ప్రచారం విస్తృతం చేసి కాంగ్రెస్ గెలుపు సాధిస్తామని ధీమవ్యక్తం చేశారు. భీ ఫారం పొందటం పట్ల కాంగ్రెస్ ఇంచార్జి తాడికొండ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు పోతర్లంక ఏడుకొండలు, గౌస్ బేగ్ హర్షం వ్యక్తం చేశారు.

వర్మ తరపున ఆయన భార్య హరి కుమారి నామినేషన్

వర్మ సతీమణి హరికుమారి నామినేషన్

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు తరపున ఆయన సతీమణి హరి కుమారి ఎన్నికల అధికారి చామకూరి శ్రీధర్‌కు నామినేషన్ పత్రాలను శుక్రవారం అందజేశారు. రెండో రోజు మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

నామినేషన్‌కు ర్యాలీగా వెళుతున్న వైసిపి అభ్యర్థులు

అట్టహాసంగా 'కోన' నామినేషన్

ప్రజాశక్తి - బాపట్ల

అట్టహాసంగా వైసిపి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. రెండో రోజు శుక్రవారం ఎంఎల్‌ఎ అభ్యర్థి కోన రఘుపతి తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో శ్రీనివాస మహల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాపట్ల పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు నందిగం సురేష్, కోన రఘుపతి నామినేషన్ల సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అసెంబ్లీ అభ్యర్థిగా కోన రఘుపతి తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి చామకూరి శ్రీధర్‌కు అందజేశారు. కలెక్టరేట్ ప్రాంగణం వరకు తిరిగి ర్యాలీ నిర్వహించారు. పార్లమెంటు వైసిపి అభ్యర్థి నందిగం సురేష్ నామినేషన్ పత్రాన్ని కలెక్టర్, రిటర్నింగ్ అధికారి పి రంజిత్ భాషాకు అందజేశారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల నుండి వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. అభ్యర్థులు నందిగం సురేష్, కోన రఘుపతిలకు పాత బస్టాండు వద్ద గజమాలతో సత్కరించారు.

సార్వత్రిక సమరం

వైసిపిని ఇంటికి సాగనంపాలి : స్వామి

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపిని ఇంటికి సాగనంపాలని టిడిపి కొండపి నియోజకవర్గ డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. స్వామి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం స్థానిక టంగుటూరు రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ఆయన మాట్లాడారు. కొండపి నియోజకవర్గ అభివద్ధి, సంక్షేమంపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. చంద్రబాబు నాయుడు సిఎం అయితేనే అన్ని వర్గాలకు ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ కొండపి నియోజకవర్గానికి, స్వామికి భరోసాగా అండగా దామచర్ల, మాగుంట కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఎప్పుడూ ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసుల ంరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వామిని గెలిపించాలని కోరారు. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి జీవితం మొత్తం రక్తంతో ముడిపడిందని ఆరోపించారు. కొండపి నియోజకవర్గం అప్పటి మంత్రి దామచర్ల ఆంజనేయులు హయాంలో ఎంతో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ఎమ్మెల్యే స్వామి కూడా ఆయన బాటలోనే ప్రయణిస్తూ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాగుంట రాఘవరెడ్డి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ,టిడిపి నియోజకవర్గ పరిశీలకులు అడక స్వాములు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

పేదల సంక్షేమమే ధ్యేయం : బూచేపల్లి

ప్రజాశక్తి - కురిచేడు

పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమని వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాదరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పెద్దవరం, బయ్యవరం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. తమ తండ్రి బూచేపల్లి సుబ్బారెడ్డి ఎమ్మెల్యే కొనసాగిన కాలంలో దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఆయన అడుగుజాడల్లోనే ప్రయాణిస్తూ తాను ఎమ్మెల్యేగా కొనసాగినప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. కురిచేడు మండల అభివృద్ధికి తాను విశేషంగా కృషి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తనకు పదవి లేకపోయినా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నుసుం వెంకట నాగిరెడ్డి, ఎంపిపి బెల్లం కోటేశ్వరమ్మ, బెల్లం చంద్రశేఖర్ రావు, వైసిపి మండల కన్వీనర్ యన్నాబత్తిన సుబ్బయ్య, మేరువ సుబ్బారెడ్డి, బయ్యవరం సర్పంచి ఎం. నాగేశ్వరరావు, పెద్దవరం సర్పంచి రామాంజి, మారెళ్ల బాలయ్య, మాజీ ఎంపిపి వీరగంధం కోటయ్య వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న నాయకులు

బిఎన్ తరపున నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-చీమకుర్తి

టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్. విజయకుమార్ తరుపున ఆయన ప్రతినిధులు నామినేషన్ శుక్రవారం దాఖలు చేశారు.రిటర్నింగ్ అధికారి ,జాయింట్ కలెక్టర్ గోపాకృష్ణకు విజయకుమార్ ప్రతినిధులు బాచిన చెంచుగరటయ్య, బాచిన అనిల్, మండువ విజయకుమార్, బొడ్డు రామలింగం, మన్నంప్రసాదు నామినేషన్ పత్రాలు అందజేశారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న నాయకులు

లక్ష్మి తరపున నామినేషన్ దాఖలు

దర్శి : టిడిపి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తరపున మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశాడు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రంగా, కడియాల వెంకటేశ్వరరావు, సంగా తిరుపతిరావు పాల్గొన్నారు. దర్శి నియోజక వర్గంలో ఇప్పటి వరకూ మొత్తం ఏడు నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు తెలిపారు.

వెంకటేష్ మద్దతు తెలుపుతున్న వాడరేవు యువత

కరణం వెంకటేష్‌కు మద్దతు

ప్రజాశక్తి - చీరాల

చీరాల నియోజకవర్గంలో వైసిపి జండా ఎగరవేసేందుకు కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేయాలని వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ తెలిపారు. నియోజక వర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు వెంకటేష్‌ను శుక్రవారం కలిసి తమ మద్దతు తెలిపారు. వెంకటేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. తొలుత రామకష్ణాపురం పంచాయతీ వీవర్స్ గ్రామ పెద్దలు, చీరాల మండలం ఓడరేవు పంచాయతీ పరిధిలోని పెద్ద బరప గ్రామానికి ప్రకాష్,ప్రసాద్, మాని కానిల్, ప్రసాద్, పరదేశి, రాజేష్, ఇసాక్, పులి, నూకరాజు, ఆనంద్, కనకరాజు, కాశీరావు,ప్రశాంత్ బాబు పలువురులు వెంకటేష్ కలిసి పుష్పగుచ్చం అందజేసే తమ మద్దతు తెలతిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ సతీమణి కరణం గీత, గోరంట్ల సుధారాణి, శాంతి పాల్గొన్నారు.

24న డాక్టర్ ఉగ్ర నామినేషన్

ప్రజాశక్తి-కనిగిరి

టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈనెల 24న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉగ్ర నామినేషన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిం చేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు విస్తతంగా ఏర్పాట్ల నిమగ్నమై ఉన్నారు. వేలాది మందితో ఉగ్ర నరసింహారెడ్డి ర్యాలీగా తరలి వెళ్లి ఆర్‌డిఒ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు.

టిడిపి అభ్యర్థి స్వామి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి- కొండపి, శింగరాయకొండ

టిడిపి కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తొలుత తమ స్వగ్రామమైన తూర్పు నాయుడుపాలెంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వల్లూరమ్మ గుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టంగుటూరు మీదుగా కొండపి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో డోలా రాజేశ్వరి, టిడిపి నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య, మాగుంట రాఘవరెడ్డి, బెల్లం జయంతి బాబు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య

వైసిపిని తరిమికొట్టాలి : గొట్టిపాటి

ప్రజాశక్తి-కురిచేడు

రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తున్న వైసిపిని తరిమికొట్టాలని టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కురిచేడు మండలం పడమర వీరాయపాలెం పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ, వెంగాయపాలెం, పడమర వీరాయపాలెం గ్రామాల్లో శుక్రవారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైనట్లు తెలిపారు. ఎక్కడ చూసినా అవినీతి తాండవం చేస్తుందన్నారు. పేద ప్రజలు అధిక ధరలతో అల్లాడిపోతున్నట్లు తెలిపారు. తాగు, సాగు నీటి కోసం రైతులు అల్లాడుతున్నట్లు తెలిపారు. కురిచేడు మండలంలో అనేక సమస్యలు చుట్టుముట్టి ఉన్నట్లు తెలిపారు. రోడ్ల పరిస్థితి ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపిస్తే నీటి సమస్యలను, రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టిడిపి మండల అధ్యక్షుడు నెమలియ్య, మాజీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, మొఘల్ మస్తాన్‌వలి, గొట్టిపాటి వెంకటేశ్వర్లు పోకూరి కోటిలింగం, డాక్టర్ షేక్ సునీల్, పడమర వీరాయపాలెం మాజీ సర్పంచులు గణపర్తి శేషయ్య, రావిపాటి శ్రీను, వై.లింగయ్య, జెల్డి మునెయ్య, జి. వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి : టిడిపితోనే గ్రామాభివృద్ధి సాధ్యమని టిడిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి మండలం బండి వెలిగండ్ల పంచాయతీలోని కట్టసింగన్నపాలెం, గంగపాలెం గ్రామాలల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి వెలిగండ్ల సర్పంచి వర్నే రమణమ్మ, ఆమె కుమారుడు కాశి టిడిపిలో చేరారు. గొట్టిపాటి లక్ష్మి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న అశోక్‌రెడ్డి

అశోక్‌రెడ్డి నామినేషన్ దాఖలు

గిద్దలూరు : టిడిపి గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగజ్యోతికి ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు మధుసూదన్ యాదవ్, శేషశయనా రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న గౌనీ అమర్ నాథ్

కొండయ్య తరపున నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - చీరాల

టిడిపి చీరాల నియోజక వర్గ అభ్యర్థి ఎంఎం. కొండయ్య తరపున ఆయన కుమారుడు గౌరీ అమర్‌నాథ్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశాడు. టిడిపి నేతలతో కలిసి ఆర్‌డిఒకు ఒకసెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పింజర శాంతారామ్ 2 పెట్లు ,పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున లగడపాటి అంకమ్మ గాంధీ నామినేషన్ పత్రాలు అందజేశారు.

నీరు కొంటేనే .. దాహార్తి తీరేది..!

- ఎండిన బావులు
- పనిచేయని బోర్లు
- ప్రజలకు నీటి కష్టాలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మద్దిపాడు

ఆ గ్రామం గుండకమ్మ ప్రాజెక్టు చెంతనే ఉంది. అయినప్పటికీ ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. ఏ ఇంట్లో చూసినా నీళ్ల డ్రమ్ములే దర్శనమిస్తాయి. బిందెడు నీళ్లు దొరికినా చాలు అనేలా అక్కడ పరిస్థితి ఉంది. ప్రతి నెలా పన్ను కడుతున్నా నీరు సక్రమంగా రావడం లేదు. అధికారులు కరెంట్ కనెక్షన్ తీసేయడంతో వచ్చే అరకొర నీళ్లు కూడా ప్రస్తుతం రావడం లేదు. చేతి పంపులు, బావుల నుంచి తెచ్చుకుందామంటే అవి కూడా నిరుపయోగంగా ఉన్నాయి. చేసేది లేక డబ్బులిచ్చి మరి నీళ్లు కొంటున్నారు.

మద్దిపాడు మండలం దొడ్డవరం పంచాయతీ పరిధిలోని తెల్లబాడు, దొడ్డవరం గ్రామాల ప్రజలకు మల్లవరం వద్ద ఉన్న బావి నుంచి పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. ఇటీవల కాలంలో నీరు సరిగ్గా రావడం లేదు. అందుకు కారణం బావిలో పూడిక తీయకపోవడమే. అక్కడక్కడా పైపులు పగలడంతో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. అధికారులు నీరు వదిలినా కొంత మంది చిన్నపాటి మోటార్లు ద్వారా నీరు పట్టుకున్నారు. దీంతో మోటార్లు లేని వారికి బిందెడు నీరు కూడా రావడం లేదు. దీనికి తోడు విద్యుత్ శాఖకు బకాయిలు చెల్లించకపోవడం వారు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో అసలకే ఎసరు వచ్చింది.

ఎండిపోయిన బావి

మరమ్మతులకు గురైన బోరు

విద్యుత్ శాఖకు రూ.25 లక్షల బకాయిలు

పంచాయతీ వారు విద్యుత్ శాఖకు దాదాపు రూ.25 లక్షలకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉంది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటి సరఫరాకు సంబంధించి విద్యుత్‌ను కట్ చేసినట్లు విద్యుత్ శాఖ ఎఇ చెన్నారెడ్డి తెలిపారు. దీంతో నీటి సరఫరా ఆగిపోయింది.

నీటి కోసం అగచాట్లు...

నీటి కోసం ఎదురు చూసినా ప్రయోజనం లేకపోవడంతో డబ్బులిచ్చి మరి కొనుగోలు చేస్తున్నారు. ప్రతి ఇంటిలో నీటి డ్రమ్ము దర్శనమిస్తోంది. డ్రమ్ము నీళ్లకు రూ.150 వెచ్చించాల్సి వస్తోంది. మరికొందరు ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించు కుంటున్నారు. ఒక్కొక్క ట్యాంకర్ రూ.1500 వెచ్చిస్తున్నారు.

బిందెనీరు కూడా రావడం లేదు

వేమూరి హనుమంతరావు,దాసరిపాలెం

దాసరిపాలెంలో 60 కుటుంబాలకు పైగా ఉన్నాయి. పంచాయతీ వారు సరఫరా చేసే నీరు ఊరంతా పట్టుకున్న తరువాతనే మాకు వస్తాయి. దాసరిపాలెం ఎగువన ఉండటం వల్ల నీరు తొందరగా రావడం లేదు. ఒకవేళ వచ్చినా ఒక బింద కంటే ఎక్కువ రావు. బోరు పనిచేడం లేదు. బావుల్లో చెత్త చెదారం పేరుకుపోయింది. నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్నాం. గత్యంతరం లేక పొలాల్లోకివెళ్లి నీరు తెచ్చుకుంటున్నాం.

బోర్లకు మరమ్మతులు చేయించాలి

బత్తుల సుబ్బారావు

గ్రామంలోని బోర్లకు మరమ్మతులు చేయిస్తే కొద్ది మేర నీటి కష్టాలు తీరుతాయి. గ్రామ సమీపంలోనే గుండ్లకమ్మ నది ఉంది. అయినప్పటికీ నీటి కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి కష్టాలు తీర్చాలి.

పొదుపుగా వినియోగించుకుంటున్నాం

నార్ని అంజమ్మ, దొడ్డవరం

గతంలో నీటి సరఫరా బాగా ఉంది. మూడు నెలలు నుంచి నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పుడు నీటి సమస్య మరింత తీవ్రమైంది. డబ్బులు చెల్లించి నీటిని కొంటున్నాం. కొన్న వాటిని పొదుపుగా వినియోగించుకుంటున్నాం.

నీటిని కొనుగోలు చేస్తున్నాం

గోరంట్ల వెంకటేశ్వర్లు

నీరు రెండు రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు. అవి ఏమూలకు సరిపోవడం లేదు. చేసేది ట్యాంకర్‌కు రూ.1500 చెల్లించి పొలాల్లోని బోర్ల వద్ద నుంచి నీరు తెప్పించుకుంటున్నాం. అవి రెండు రోజులకే సరిపోతున్నాయి.

పశువులు బోరు నీరు తాగడం లేదు

చెన్నుపాటి పున్నయ్య చౌదరి

నీరు సక్రమంగా రాకపోవడంతో పశువులకు సైతం కడుపు నిండా నీటిని కూడా అందించలేకపోతున్నాం. బోరు నీరు ఉప్పుగా ఉండటంతో పశువులు తాగడం లేదు. చేసేది గుండ్లకమ్మ నదికి తోలుకెళ్లి వాటి దాహార్తిని తీరుస్తున్నాం. దీంతో అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది.

25న ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గురుకుల పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలల్లో 2024- 25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఈనెల 25న పరీక్ష నిర్వహిస్తున్నట్లు అమ్మనబ్రోలు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎ. శైలజా ప్రియదర్శిని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 5,6,7,8,తరగతుల వారికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ఐదు గంటల వరకూ ఒంగోలులో కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థుల హాల్ టికెట్లు వెబ్‌సైట్ లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వాటిని డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షా కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని ప్రిన్సిపల్ శైలజా ప్రియదర్శిని తెలిపారు.

అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-కనిగిరి

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా కనిగిరి పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం అధికారి రామకష్ణ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తే చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, సంభవించినప్పుడు ఏ విధమైన చర్యలు తీసుకోవాలి అనే అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొండపి : అగ్ని ప్రమాదాల నివారణపట్ల ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని అగ్ని మాపక కేంద్రం అధికారి వెంకటరావు తెలిపారు. అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, దుర్గ ఆసుపత్రి వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఆసుపత్రుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- వెలిగండ్ల

వెలిగండ్ల మండలం మరపగుంట్ల పంచాయతీకి చెందిన 30 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. డాక్టర్ ఉగ్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ ఐదేళ్లుగా తనతోపాటు నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడినట్లు తెలిపారు. పార్టీ కోసం వారిని ఎవరినీ మరిచిపోనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల కాశిరెడ్డి, దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, చిలకల వెంకటేశ్వర్లు, ఒంగోలు శ్రీను, కొండు భాస్కర్‌రెడ్డి, కర్నాటి భాస్కర్ రెడ్డి, మీనిగ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మండల పరిధిలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన గొంట్ల పాపయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు కదిరి బాబూరావు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి షేక్ బుజ్జి, కనిగిరి మున్సిపల్ కౌన్సిలర్ రామనబోయిన శ్రీనివాస్, నాయకులు దుగ్గిరెడ్డి జయరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, తోట శ్రీరాములు పాల్గొన్నారు.

విద్యార్థులు తయారుచేసిన చారిత్రక కట్టడాలు

అవగాహన పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు చారిత్రక కట్టడాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెన్నపునాయునపల్లి ఎంపియుపి పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు షేక్ చాంద్‌బాషా తెలిపారు. వరల్డ్ హెరిటేజ్‌డే సందర్భంగా విద్యార్థుల చేత చారిత్రక కట్టడాల బొమ్మలు తయారు చేయించారు. 8వ తరగతి విద్యార్థులు ఖాదర్ ఇర్ఫాన్ తాజ్‌మహల్, చరణ్ తేజ గేట్ వే ఆఫ్ ఇండియా, ఆరవ తరగతి విద్యార్థి సుఫియాన్ కుతుబ్మినార్ కట్టడాల గురించి టిఎల్ఎంఎస్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షరీఫ్, సిద్దయ్య, మధు, దుర్గ పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమాన్ని
విజయవంతం చేయండి : ఆదిమూలపు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మాట్లాడుతున్న మంత్రి సురేష్

ఈనెల 22న తాను నామినేషన్ దాఖలు చేయనున్నట్లు వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. తన నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. స్థానిక కార్యాలయంలో వైసిపి నాయ-కులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ఈనెల 22న తాను నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శింగరాయకొండ నుంచి భారీ ర్యాలీగా వెళ్లి కొండపి తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, వైసిపి పరిశీలకులు పిచ్చయ్య యాదవ్, యనమల మాధవి, రావూరి ప్రభావతి, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌డి.సర్దార్, మలినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ అందజేస్తున్న డాక్టర్ వంశీకృష్ణ

దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఒంగోలు పాత మార్కెట్ వద్ద ఎస్ఎంఎస్ ఫ్రూట్స్ ఆవరణలో మజ్జిగ చలివేంద్రాన్ని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకష్ణ మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ ఎండలకు ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ మాట్లాడుతూ రెండు నెలల పాటు ఈ మజ్జిగ, మంచినీరు. చలివేంద్రం ఉంటుందన్నారు. ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో ముందుండే దోస్తీ ఫౌండేషన్ మండుతున్న ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం నగర ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేక్ జానీ, నత్తల శ్రీనివాసరావు. సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్ధార్ బాషా, పరిటాల కోటేశ్వరరావు, పసుపులేటి వీరు పాల్గొన్నారు.

రౌడీషీటర్లపై నిఘా ఉంచాలి

- అవాంఛనీయ ఘటనలకు తావివ్వొద్దు..

- ఎస్పీ వకుల్ జిందాల్

ఆర్ఓ కార్యాలయాల వద్ద పోలీసుల బందోబస్తు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్స్‌పై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు ఏప్రిల్ 18వ తేదీ నుండి నామినేషన్‌ల ప్రక్రియ మొదలైన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణం లో రాజకీయ పార్టీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది శుక్రవారం రాజకీయ పార్టీల అభ్యర్థుల ర్యాలీలు నిర్వహించు మార్గంలో, ఆర్.ఓ కార్యాలయాల వద్ద పటిష్ట బందోబస్తు విధులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భద్రత ఏర్పాట్లను అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనందున జిల్లాలోని ఆర్.ఓ కార్యాలయాల వద్ద విధులు నిర్వహించే పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాల న్నారు. ఆర్.ఓ కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలోకి అభ్యర్థికి సంబంధించిన మూడు వాహనాలను మాత్రమే అనుమతించాలన్నారు. ఆర్.ఓ వద్ద నామినేషన్ దాఖలు చేయడానికి అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులను మాత్రమే కార్యాలయంలోకి అనుమతించాలన్నారు. అభ్యర్థులకు రక్షణగా వచ్చే ఆయుధాలు కలిగిన పి.ఎస్.ఓ లను సైతం ఆర్.ఓ కార్యాలయంలోకి అనుమతించ రాదని, వారు కూడా కార్యాలయం బయటే వేచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రాజకీయ పార్టీ లకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి ఆర్.ఓ కార్యాలయానికి ర్యాలీలు గా వెళ్లే అవకాశం ఉంటే వారు సంబంధిత అధికారుల నుండి పొందిన అనుమతి పత్రాలను పరిశీలించాలన్నారు. ఏ రాజకీయ పార్టీ అభ్యర్థి అయిన అధికారుల నుండి సరైన అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీ అభ్యర్థులు ర్యాలీలు నిర్వహించుకుంటూ వచ్చే సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 25వ తేది వరకు జరగనున్న నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెడునడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్స్ పై నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

ఉదయ్‌కృష్ణారెడ్డిని అభినందిస్తున్న ఎస్‌పి

ఎస్‌పిని కలిసిన ఉదయ్‌కృష్ణారెడ్డి

ప్రత్యేకంగా అభినందించిన ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సివిల్ సర్వీసెస్‌లో ఉత్తీర్ణత సాధించిన యం. ఉదయ్ కష్ణా రెడ్డిని జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్ ప్రత్యేకంగా అభినందించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సివిల్ సర్వీసెస్-2023 ఫలితాల్లో ఆలిఇండియా 780 ర్యాంక్ సాధించిన 2013 బ్యాచ్‌కి చెందిన మాజీ కానిస్టేబుల్ సింగరాయకొండ మండలం ఊళ్ళపాలెంకి చెందిన మూలగాని ఉదయ్ కష్ణారెడ్డి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌పి అతనితో ముచ్చటించి కుటుంబ నేపథ్యం, విద్యాభ్యాసం, సివిల్స్ చదువటానికి స్ఫూర్తి, సంసిద్ధమైన తీరు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్‌పి ఉదయ్ కృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ దఢ సంకల్పం, సరైన ప్రణాళిక, సమయ పాలన కఠోర కషితో చదవడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలమనడానికి ఉదయ్ కష్ణా రెడ్డి నిదర్శనమన్నారు. అతను భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలను అధిష్టించాలని, ప్రజా సేవలో తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షించారు. నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలతో చదువుతూ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని, బంగారు భవితకు బాటలు వేసుకోవాలని జిల్లా ఎస్‌పి సూచించారు. జిల్లా పోలీస్ శాఖలో ఎవరిలో ప్రతిభ ఉన్నా గుర్తించి ప్రోత్సహిస్తానని తెలిపారు. ఉదయ్ కష్ణా రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్‌పిని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను 2013 నుండి 2018 వరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గుడ్లూరు పోలీస్ స్టేషన్, రామాయపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించానన్నారు. ఐఎఎస్ రేవు ముత్యాలరాజు ని స్ఫూర్తిగా తీసుకొని సివిల్స్ కోసం 2018లో రాజీనామా చేసి పట్టుదలతో చదివి సివిల్స్ పాసయ్యానని తెలిపారు. తన చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయారని, నానమ్మ రవణమ్మ పెంపకంలో పెరిగానని తెలిపారు.

ఎవరి ధీమా వారిదే.!

- సంక్షేమ పథకాలే గట్టెక్కిస్తాయని వైసిపి నమ్మకం

- ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత కలిసొస్తుందని కూటమి విశ్వాసం

- సానుభూతి పని చేస్తుందని భావిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి

- ప్రధాన పార్టీల్లో కానరాని ప్రజా ఎజెండా

తాటిపర్తి చంద్రశేఖర్

గూడూరి ఎరిక్షన్‌బాబు

బూదాల అజితారావు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరుగనున్న ఎన్నికల్లో గెలుపుపై ప్రధాన పార్టీల నేతలు ఎవరి ధీమాలో వారున్నారు. ప్రజల్లోనూ పార్టీల విజయం పట్ల తీవ్ర చర్చ నడుస్తోంది. ఐదేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమం, అభివద్ధి చూసి జనం ఓట్లేస్తారన్న ధీమాతో వైసిపి ఉంటే.. ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత ఈసారి గెలిపిస్తుందన్న నమ్మకంతో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఉంది. కాగా 2014, 2019లో పోటీ చేసి ఓటమిపాలైన సానుభూతి ఖచ్చితంగా కలిసి వస్తుందని, దీనికి తోడు వైసీపీ ఆవిర్భావానికి ముందు యర్రగొండపాలెం నియోజకవర్గం కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉందని, అవన్నీ కలిసి వచ్చి ముక్కోణపు పోటీలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమన్న నమ్మకంలో ఆ పార్టీ నేతలున్నారు. ఓటర్లను ప్రధాన పార్టీలు తమ వ్యక్తిగత బలాబలాలు, ఇతర ప్రలోభాల చుట్టే తిప్పుతున్నాయి.

వలస నేతలే పాలకులు..

2009లో పునర్విభజన జరిగి యర్రగొండపాలెం ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పాటు జరిగిన తర్వాత 2009 నుంచి 2019 వరకు జరిగిన ఆదిమూలపు సురేష్ (రెండు పర్యాయాలు), పాలపర్తి డేవిడ్‌రాజులే ఎమ్మెల్యేగా గెలిచారు. వీరిద్దరూ వలస నేతలే. తిరిగి ప్రస్తుతం జరుగనున్న ఎన్నికల్లో కూడా టిడిపి కూటమి అభ్యర్థిగా గూడూరి ఎరిక్షన్ బాబు, వైసీపీ అభ్యర్థిగా తాటిపర్తి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బూదాల అజితారావులు బరిలో నిలిచారు. వీరు ముగ్గురు కూడా వలస నేతలే కావడం గమనార్హం. స్థానికంగా ఆర్థిక పరిపుష్టి కలిగిన దళిత నేతలు లేకపోవడం, ఉన్నా రాజకీయాల్లోకి రావటానికి సముఖంగా లేకపోవడంతో ప్రధాన పార్టీలన్నీ వలస నేతలకే తమ అభ్యర్థులుగా ప్రకటిస్తున్నారు. కాగా ప్రస్తుతం పోటీ చేస్తున్న టిడిపి కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌లు నియోజకవర్గానికి కొత్తగా వచ్చారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు మాత్రం ఈ పాటికే రెండు పర్యాయాలు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కాగా ఆమెకు ఇప్పటికీ నియోజకవర్గంలో కొంత బంధుగణం, వర్గం పదిలంగానే ఉన్నాయి. దీనికి తోడు మూడోసారి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తుండడంతో రెండుసార్లు ఓడిపోయి నష్టపోయిన సానుభూతి కూడా ఉంది. మరి ఓటర్లు ఏ పార్టీకి మద్దతు తెలిపి గెలిపిస్తారో తేలాల్సి ఉంది.

ప్రజల అజెండా తెరపైకి రాకుండా..

యర్రగొండపాలెం నియోజకవర్గంలో వలసలు నివారించేందుకు చర్యలు తీసుకోవడం, మంచినీటి సమస్య పరిష్కారం, రహదారులు, విద్యా, వైద్య సదుపాయాలు, విద్యుత్ సౌకర్యం, గిరిజనుల అభివృద్ధి, తదితర సమస్యలు పరిష్కరిస్తామని ప్రధాన పార్టీల అజెండాలో లేదు. ఈ ప్రాంత ప్రజా సమస్యలు తెరమీదకి రాకుండా చేయడం, డబ్బుతో ఓట్లకు గాలం వేయడం అనే అంశంపైనే ప్రధాన పార్టీలు దష్టి సారించాయి. యర్రగొండపాలెం పట్టణంలో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్న హామీ నీటి మూటగా మారింది. ఇండ్ల స్థలాలు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల 15 ఏళ్ల నుంచి నిర్మాణ పనులు సాగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ పూర్తి కాలేదు. పేరుకే ఆర్టీసీ బస్టాండ్ కనీస సౌకర్యాలు లేవు. వంద పడకల ఏరియా వైద్యశాల భవన సదుపాయం ఉన్నా పట్టుమని పది మంది వైద్యులు కూడా లేరు. ఐటిడిఏ కార్యాలయాన్ని సున్నిపెంట నుంచి తరలించి యర్రగొండపాలెంలో ఏర్పాటు చేస్తామని చెప్పడం మినహా ఏర్పాటు చేయడం లేదు. యర్రగొండపాలెం పట్టణంలో బీసీ భవనం లేదు. గిరిజన భవనం అసలే లేదు. ఏడాది పొడవునా తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. నియోజకవర్గంలో ఆర్టీసీ బస్సులు చూడని గ్రామాలు చాలా ఉన్నాయి. యర్రగొండపాలెం-పుల్లలచెరువు, యర్రగొండపాలెం- త్రిపురాంతకం రోడ్ల నిర్మాణాలు కాగితాలకే పరిమితమయ్యాయి. ముటుకుల, నడిగడ్డ, దూపాడు, లక్ష్మీపురం మంచినీటి పథకాల ద్వారా పట్టుమని పది గ్రామాలకు కూడా సాగర్ నీళ్లు రావడం లేదు. యర్రగొండపాలెంలో కోర్టు, సబ్‌జైలు లేని కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పుల్లలచెరువు, పెద్దారవీడులలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలే లేవు. పెద్దదోర్నాలలో గిరిజనుల కోసం నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటి వైద్యశాల పునాదులకే పరిమితమైంది. ఇలా నియోజకవర్గంలో ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న ప్రజలను పట్టించుకోకుండా, ప్రజా అజెండా అమలు చేయకుండా, సంక్షేమ పథకాలే గట్టెక్కిస్తాయని వైసీపీ నమ్ముతుండగా ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత కలిసి వస్తుందని కూటమి విశ్వాసంతో ముందుకు సాగుతోంది. ముక్కోణపు పోటీలో విజయం సాధిస్తామని కాంగ్రెస్ ధీమాగా ఉంది.

మాట్లాడుతున్న సిఐ రామ్‌నాయక్

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినచర్యలు

ప్రజాశక్తి-పామూరు

ఎన్నికల కోడ్‌ను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సీఐ రామ్‌నాయక్ అన్నారు. శుక్రవారం సిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున పామూరు పట్టణంలో నెల్లూరు రోడ్డు స్వాగత్ రెసిడెన్సల్ లాడ్జిలో సిఐ రామ్ నాయక్ ఎస్సై సైదబాబు తనిఖీ చేయగా ఒక వ్యక్తి వద్ద 1,35 వేల రూపాయలు నగదు ఉండడంతో ఆ నగదును స్వాధీనం చేసుకుని వ్యక్తిని విచారిస్తున్నారు. ఎవరు వద్ద అయినా అధికంగా నగదు ఉంది అంటే వారిపై చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. ఆపదలో ఉండే ముందుగా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి రికార్డు ప్రకారం వెళ్లాలని సూచించారు.

అట్టహాసంగా ఎరిక్షన్‌బాబు నామినేషన్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపి కూటమి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు శుక్రవారం యర్రగొండపాలెంలోని నియోజకవర్గ ఎన్నికల అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి డాక్టర్ పి.శ్రీలేఖకు అందజేశారు. ముందుగా టిడిపి కార్యాలయం నుంచి యర్రగొండపాలెం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు పాల్గొని ర్యాలీలో నడిచారు. క్రేన్ సహాయంతో ఎరిక్షన్‌బాబుకు, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు, మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి ప్రజలకు

నామినేషన్ ర్యాలీలో మాగుంట, ఎరిక్షన్‌బాబు

వివరించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత డాక్టర్ మన్నె రవీంద్ర, మాజీ పరిశీలకుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఐదు మండలాల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, వలరాజు, శ్రీనివాసరెడ్డి, ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, శనగా నారాయణరెడ్డి, మంత్రూనాయక్, కామేపల్లి వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, బివి సుబ్బారెడ్డి, ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, కుమారుడు అజిత్ పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ యర్రగొండపాలెం అభ్యర్థి బూదాల అజితారావు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని యర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు అన్నారు. శుక్రవారం ఆమె పుల్లలచెరువు మండలం మర్రివేముల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన హామీలు అమలు చేస్తామని చెప్పిన కేంద్రంలోని బీజేపీ అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. హోదా సాధిస్తాం అని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట తప్పి, మడమ తిప్పి చేతులు ఎత్తేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని, విభజన హామీలు కానీ, ప్రత్యేక హోదా కానీ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో 151 సీట్లు ఉన్నా రాష్ట్ర అభివృద్ధి జరగకపోవడం చూస్తే ప్రస్తుత ప్రభుత్వ చేతకానితనం కనిపిస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే నియోజకవర్గంపై పూర్తిగా అవగాహన ఉన్న తనను గెలిపిస్తే యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుగుణ, మస్తాన్, రువ్వల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కుందురు నాగార్జునరెడ్డి నామినేషన్

గిద్దలూరులో భారీస్థాయిలో జన సందోహంతో ర్యాలీ

ప్రజాశక్తి-గిద్దలూరు

వైసీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందురు నాగార్జునరెడ్డి రెండోరోజు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తొలుత తన తల్లిదండ్రులైన కేపీ కొండారెడ్డి దంపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం స్థానిక ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని ఆయన గృహం నుంచి బయలుదేరి పట్టణంలోని రాచర్ల గేట్ సెంటర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడి నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కుందురు అభిమానులతో భారీ జనసందోహం నడుమ నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కొమరోలు మండల వైసీపీ నాయకులు కమూరి రమణారెడ్డి చేతుల మీదుగా రిటర్నింగ్ అధికారి నాగజ్యోతికి ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్

ర్యాలీలో చెవిరెడ్డి, కుందురు

మోహన్‌రెడ్డి నన్ను నమ్మి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం, అలాగే ఇంతమంది వైసీపీ అభిమానుల మధ్య నామినేషన్ దాఖలు చేయడం, ఈ కార్యక్రమానికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శివపురం సురేంద్రకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ, సిఆర్‌ఐ మురళి, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, పోలేపల్లి శివ, కటారు రాజా అరుణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల పార్లమెంట్‌కు మూడు నామినేషన్లు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల పార్లమెంట్ స్థానానికి శుక్రవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. బాపట్ల పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా నందిగం సురేష్ బాబు, బాపట్ల పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా తెన్నేటి కష్ణ ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ బిఎస్‌పి అభ్యర్థిగా డొక్కా జగన్‌మోహనరావు నామినేషన్ దాఖలు చేశారు. వేమూరు, రేపల్లే అసెంబ్లీ స్థానాలకు ఎవరూ నామినేషన్లు వేయలేదు. బాపట్ల అసెంబ్లీ నుంచి ముగ్గురు, పర్చూరు అసెంబ్లీ స్థానం నుంచి నలుగురు, అద్దంకి నుంచి ఒక్కరు, చీరాల నుంచి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు.

ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను ఓడించండి

- ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి - ఉద్యోగులు, కార్మికులకు సిఐటియు పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రానున్న ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం ఒంగోలులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షత వహించారు. జివి కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, దాని కూటమిని ఓడించాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో మోడి ప్రభుత్వం భారతదేశాన్ని కార్పొరేట్‌లకు అప్పజెప్పిందన్నారు. కొద్దిమందికి దేశాన్ని తాకట్టుపెట్టారని విమర్శించారు. 2014లో దేశంలో 50 మంది కోటీశ్వరులు ఉంటే.. 2024లో దాదాపు 150

మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

మంది నుంచి 200మంది కోటీశ్వరులు తయారయ్యారని వివరించారు. కార్పొరేట్ విధానాల వల్ల, నూతన ఆర్థిక విధానాల ఫలితంగా, క్రోని క్యాపిటలిజం ఫలితంగా డబ్బు కొంతమంది వద్దే పోగుపడుతోందని, పేదలు మరింత పేదలుగా తయారవుతున్నారని చెప్పారు. 44 కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను రూపొందించారని వివరించారు. 2020 విద్యుత్తు చట్టం, 2019 ఎంవి యాక్ట్, ఉపాధి హామి చట్టాన్ని నీరుగార్చడం లాంటి దుశ్చర్యలకు మోడీ సర్కార్ తెరతీసిందన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్స్ ప్రవేశపెట్టి రూ.16 వేల కోట్లు బిజెపి కార్పొరేట్స్ దగ్గర వసూలు చేసిందన్నారు. అవినీతిని చట్టబద్ధం చేశారని వివరించారు. ఈ నేపథ్యంలోనే 18వ లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ ఎన్నికల్లో ప్రజలు ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, చీకటి శ్రీనివాసరావు, పి కల్పన, పి శ్రీనివాసరావు, టి మహేష్, టి.ఆవులయ్య, డికెఎం రఫీ, టి.రాము, జి.వందనం, రాఘవమ్మ, బి.సుబ్బారావు, యు.ఆదిలక్ష్మి, పి.ఆంజనేయులు, తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పలువురు వైసిపి నాయకులు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఒంగోలు నగరం కాపు కల్యాణ మండపంలో వైసిపి నాయకులు కోలా ప్రభాకర్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావు, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారితో పాటు 150 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి దామచర్ల జనార్ధనరావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. కొత్త, పాత నాయకులు సమన్వయంతో ప్రతి ఓటర్‌ను కలసి టిడిపి హయాంలోనే అభివృద్ధి జరిగిన విషయాన్ని తెలియజేయాలన్నారు. అనంతరం కోలా ప్రభాకర్.. దామచర్ల జనార్ధనరావు, మాగుంట రాఘవరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నగర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి

శక్తివంచన లేకుండా పనిచేస్తా..

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గడిచిన ఐదేళ్ల కాలంలో నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, మరోసారి అవకాశం కల్పిస్తే శక్తివంచన లేకుండా నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. 'మన ఒంగోలు...మన వాసన్న' ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన 16వ డివిజన్ అగ్రహారం గేటు రామలయం గుడి వద్ద నుంచి తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ శ్రీరామ నాగభూషణం, వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

స్థానిక 13వ డివిజన్ కబాడిపాలెంకు చెందిన వైసిపి నాయకులు జంక్షన్‌రావు ఆధ్వర్యంలో కబాడిపాలెం టిడిపి బూత్ ఇన్‌ఛార్జి

ప్రజలతో మాట్లాడుతున్న బాలినేని

పిల్లి ప్రభాకరరావు, ఆయన వర్గానికి చెందిన 50 మంది శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెసుపార్టీలో చేరారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వారికి వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో వైసిపి విజయానికి, బాలినేని శ్రీనివాసరెడ్డి గెలుపుకు పాటుపడతామని పార్టీలో చేరిన వారు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో చింటూ, మురళి, యరజర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని పోల్చుకొని ఓటెయ్యండి

- ఒంగోలు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తా
- ఆత్మీయ సమావేశంలో ఒంగోలు అభ్యర్థి దామచర్ల వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గంలో గత టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధిని పోల్చుకొని ఓట్లు వేయాలని బిజెపి-టిడిపి-జనసేన కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని 43వ డివిజన్ శ్రీరామ్ కాలనీలో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

బనాయించారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ గొంగళి అక్కడ చందంగా ఉందన్నారు. నవరత్నాలు తప్ప ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని, ఒక్క పరిశ్రమను స్థాపించలేదన్నారు. నిరుద్యోగం పెరిగిందని, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం వలస బాట పట్టారన్నారు. ఇసుక సైతం దొరకని పరిస్థితులు కల్పించారని, నిర్మాణ రంగం కుదేలైందన్నారు. మద్యం ఏరులై పారిందని, మద్యం ధరలను అమాంతం పెంచారన్నారు. రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయని, వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. వైసిపి అరాచకాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలినేని ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. ఆడవారిని అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలు చేస్తున్నారని, ఈ విషయాన్ని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఓటు హక్కు ద్వారా నిరంకుశ పాలనకు చరమ గీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలుపుకు డివిజన్‌లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో తనను, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు టివి శ్రీరామ్మూర్తి, నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి, పల్లపోతు వెంకటేశ్వర్లు, తోక వీరయ్య, కమ్మ వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు మలగా రమేష్ పాల్గొన్నారు.